పోచారానికి అభినందన

ఎమ్మెల్యే పోచారానికి పూలమాల వేసి సత్కరిస్తున్న సభ్యులు

మోస్రా (చందూర్), డిసెంబర్ , 26 : బాన్సువాడలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డిని తన నివాసంలో చందూర్ మండల కేంద్రానికి చెందిన మాదిగ సంఘ సభ్యులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పూలమాల వేసి సత్కరించి అభినందనలు తెలిపారు.

కార్యక్రమంలో చందూర్ మాదిగ సంఘ సభ్యులు గుడ్డి గంగారాం, మోస్రా గంగాధర్, దాకడి సాయిలు, పెంట సాయిలు, బైరపురం దేవయ్య, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

రాజంపేటకు శ్రీరాముడి అక్షింతలు

రాజంపేట్, డిసెంబర్ 26 : అయోధ్య రామాలయం ప్రారంభోత్సవం సందర్భంగా పూజలు అందుకున్న స్వామివారి అక్షింతలు మంగళవారం రాజంపేట మండలానికి చేరుకున్నాయి. శ్రీరామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్టు ఆధ్వర్యంలో అక్షింతలు, కలశాలు, కరపత్రాలు, చిత్రపటాలను స్థానిక దేవాలయంలో ఉంచనున్నారు. ప్రతిరోజూ హనుమాన్ చాలీసా, రామనామ జపంతో పారాయణం చేసి జనవరి 1వ తేదీ నుంచి ప్రతి ఇంటికి పంపిణీ చేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రతి హిందువు పాల్గొని విజయవంతం చేయాలని శ్రీరామజన్మ భూమి తీర్థక్షేత్ర ట్రస్టు సభ్యులు కోరారు.

శ్రీరాముడి అక్షింతలతో శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ సభ్యులు

ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి

కామారెడ్డి, డిసెంబర్ 26 : ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ జిల్లాలోని అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు సూచించారు. పొల్యూషన్ కంట్రోల్ బోర్డు హైదరాబాద్, ఎన్‌జీసీ సూచన మేరకు జిల్లాలోని పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులు ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించేలా సొంత బాక్స్, బాటిల్, బ్యాగ్‌ను పాఠశాలకు తీసుకొచ్చేలా అవగాహన కల్పించాలన్నారు. వారి ఇండ్లల్లో, బయట సమాజంలో సింగిల్ యూస్ ప్లాస్టిక్ వాడకాన్ని విద్యార్థులు పూర్తిగా నిషేధించేలా చూడాలని చెప్పారు. ప్లాస్టిక్ వాడకంతో కలిగే అనర్థాలను విద్యార్థులకు వివరిస్తూ ప్లాస్టిక్ రీసైకిల్ చేస్తున్న కన్‌స్ట్రక్షన్ అండ్ డిమోలిషన్ వేస్ట్ జీడిమెట్ల లేదా పటాన్ చెరువు ఇఫ్ల్యూయంట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌కు స్టడీ టూర్స్ తీసుకెళ్లాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జిల్లా సైన్స్ అధికారి సిద్ధిరాంరెడ్డి, 9440414250 ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని సూచించారు.

దేశానికే ఆదర్శం తెలంగాణ పల్లెలు

తెలంగాణలోని పల్లెలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయి. పల్లెలు పట్టణాలకు దీటుగా అభివృద్ధి చెందుతున్నాయి. ప్రభుత్వం అందించిన నిధులతో గ్రామాలు అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయి. కామారెడ్డి మండలం రాఘవాపూర్ గ్రామం ప్రభుత్వం అందించిన నిధులను వినియోగించుకొని గ్రామంలో నూతన వాటర్ ట్యాంక్, రేణుకాఎల్లమ్మగుడి, వైకుంఠధామాలు, అధునాతన వీధి దీపాలను ఏర్పాటు చేశారు. పంచాయతీ భవనాన్ని ఏర్పాటు చేసుకొని అభివృద్ధిలో దూసుకెళ్తున్నది రాఘవాపూర్ గ్రామం.
–కామారెడ్డి రూరల్ , డిసెంబర్ 26

గ్రామంలో నూతనంగా వేసిన బీటీ రోడ్లు

బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామ పంచాయతీ అభివృద్ధికి రూ.20 లక్షలు, బస్టాండ్ నిర్మాణానికి రూ.2 లక్షలు, డ్రైనేజ్ మరమ్మతులకు రూ.8 లక్షలు, సీసీ రోడ్లకు రూ.17 లక్షలు, సేవాలాల్ గుడికి రూ.4 లక్షలు, గౌడ కమ్యూనిటీ హాల్‌కు రూ.3 లక్షలు, ముదిరాజ్ కమ్యూనిటీ హాల్‌కు రూ.3 లక్షలు, గ్రామంలో రూ.85 లక్షలతో బీటీ రోడ్లు ఏర్పాటు చేసి ఇరువైపులా మొక్కలు నాటారు. నూతన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేశారు. ప్రధానంగా గ్రామంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపర్చడం, మౌలిక సదుపాయాల కల్పన తదితర కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. పల్లె ప్రగతి కార్యక్రమంతో గ్రామాల స్వరూపమే మారిపోయింది. పల్లె ప్రగతి కార్యక్రమాలతో ప్రకృతి వనాలు, తాగునీటి సరఫరా, నర్సరీలు, ట్రాక్టర్లు, క్రీడా ప్రాంగణాలు వంటి వాటిని చేపట్టారు. గ్రామాల్లో శిథిలావస్థకు చేరుకున్న ఇండ్ల కూల్చివేత, ఖాళీ స్థలాల్లో పేరుకుపోయిన పిచ్చి మొక్కలను తొలంగించి నూతన మొక్కలను నాటారు.

అన్ని రంగాల్లో అభివృద్ధి

రాఘవపూర్ గ్రామం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతున్నది. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో గ్రామం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందడానికి మాజీ శాసన సభ్యుడు గంప గోవర్ధన్ సహాయ సహకారాలు అందించారు.

- సాగర్ గౌడ్, సర్పంచ్

రేణుకాఎల్లమ్మ గుడి

గ్రామంలో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంక్

గ్రామంలోని ప్రాథమిక పాఠశాల

వాహనాల తనిఖీ

రాజంపేట్, డిసెంబర్ 26 : రాజంపేట మండల శివారులో ఏఎస్సై గంగారెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బంది బుధవారం వాహనాలను తనిఖీ చేశారు. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న పలు వాహనాలను గుర్తించి జరిమానా విధించారు. వాహనదారులు తప్పకుండా నిబంధనలు పాటించాలన్నారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని, కారు నడిపే వారు సీటుబెల్టు పెట్టుకోవాలని ఏఎస్సై సూచించారు. నిబంధనలు అతిక్రమిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. తనిఖీలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

వాహనాలను తనిఖీ చేస్తున్న పోలీసులు

ఘనంగా సీపీఐ వ్యవస్థాపక దినోత్సవం

సీపీఐ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు

కామారెడ్డి, డిసెంబర్ 26 : భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ)వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా కామారెడ్డి జిల్లా సీపీఐ కార్యాలయంలో మంగళవారం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సోషలిస్ట్ విప్లవ ప్రభావంతో 1925లో కాన్పూర్ మహాసభలో సీపీఐ పార్టీ ఆవిర్భవించిందని అన్నారు. నాటి నుంచి నేటి వరకు ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేసిందని చెప్పారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి దశరథ్, సహాయ కార్యదర్శి బాలరాజ్, సీపీఐ జిల్లా నాయకులు నర్సింహులు, రాజశేఖర్, శ్యామల, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

పోలీస్ స్టేషన్ సందర్శన

మాచారెడ్డి, డిసెంబర్ 26 : మాచారెడ్డి పోలీస్ స్టేషన్‌ను కామారెడ్డి అదనపు ఎస్పీ నర్సింహారెడ్డి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. పెండింగ్ కేసులు లేకుండా చూడాలన్నారు. వాహనదారులను అప్రమత్తం చేస్తూ ట్రాఫిక్ రూల్స్‌పై అవగాహన కల్పించాలని సూచించారు. ఏఎస్సై రామేశ్వర్‌రెడ్డిని అడిగి కేసులకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు.

దుర్కిలో పశు వైద్యశిబిరం

నస్రుల్లాబాద్, డిసెంబర్ 26 : మండలంలోని దుర్కిలో మంగళవారం మూగజీవాలకు ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 16 గేదెలకు గర్భకోశ, 12 గేదెలకు సాధారణ చికిత్స, 31 దూడలకు నట్టల నివారణ మందు, 18 గొర్రెలు, మేకలకు సాధారణ చికిత్సలు చేసినట్లు డాక్టర్ రోహిత్ తెలిపారు. కార్యక్రమంలో జేఏవో తుకారాం, సిబ్బంది షమీమ్, సుల్తానా, బాబయ్య, హన్మాండ్లు పాల్గొన్నారు.

రైతులకు మందులను పంపిణీ చేస్తున్న దృశ్యం

శనగ పంటను ఆశిస్తున్న పచ్చ పురుగు

సదాశివనగర్, డిసెంబర్ 26: మండలంలోని పలు గ్రామాల్లో యాసంగి సీజన్‌లో భాగంగా రైతులు సాగుచేస్తున్న శనగ పంటకు పచ్చ పురుగు ఆశిస్తున్నదని మండల వ్యవసాయాధికారి ప్రజాపతి తెలిపారు. మండలంలోని ఉత్తునూర్, వజ్జపల్లి, యాచారం, దగ్గి, లింగంపల్లి, భూంపల్లి, మోడెగామ, ధర్మారావుపేట్, కుప్రియాల్, మర్కల్, తిర్మన్‌పల్లి, కల్వరాల్, తుక్కోజివాడి, తిమ్మోజివాడి గ్రామాల్లో శనగ పంట ఎక్కువగా సాగవుతున్నదని పేర్కొన్నారు. పచ్చపురుగును ముందుగానే గుర్తించి నివారణకు తీసుకోవాల్సిన చర్యలను ఆయన మంగళవారం ఒక ప్రకటనలో వివరించారు. ఇమామెక్టిన్, బెంజోయేట్‌ను ద్రావణాన్ని పంటపై పిచికారీ చేయాలని పేర్కొన్నారు. ఎండుతెగులు సోకితే.. కాపర్ ఆక్సిక్లోరైడ్(సీవోసీ)ని పంట బాగా తడిసేలా పిచికారీ చేయాలని తెలిపారు. రైతులు పంటను ఎప్పటికప్పుడు పరిశీలించాని సూచించారు.

శనగ పంటపై ఆశించిన పచ్చ పురుగు

ఎల్లమ్మకు బోనాల సమర్పణ

బోనాలను ఊరేగిస్తున్న రామారెడ్డి గ్రామస్తులు

రామారెడ్డి, డిసెంబర్ 26: మండల కేంద్రలోని రేణుకామాత ఆలయ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌడ సంఘం ఆధ్వర్యంలో బోనాల ఊరేగింపును నిర్వహించారు. మహిళలు అందంగా అలంకరించిన బోనాలను నెత్తిన పెట్టుకొని ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి అమ్మవారికి సమర్పించారు. ఒడిబియ్యం పోసి మొక్కులను చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గౌడ సంఘం సభ్యులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కుర్లాలో నిర్వహించిన వేడుకల్లో భక్తుల సందడి

మద్నూర్‌లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే షిండే

బిచ్కుందలో బారసాల నిర్వహిస్తున్న సర్పంచ్ తదితరులు

పిట్లం సిద్ధులగుట్టపై దత్త జయంతి ఉత్సవాలు

భక్తిశ్రద్ధలతో దత్త జయంతి

- ఆలయాల్లో ప్రత్యేక పూజలు
- వైభవంగా ఊయల సేవ
- భక్తులకు తీర్థ ప్రసాదాల వితరణ, అన్నదానం

నమస్తే తెలంగాణ యంత్రాంగం, డిసెంబర్ 26: దత్తాత్రేయ జయంతిని మంగళవారం జిల్లావ్యాప్తంగా ప్రజలకు ఘనంగా జరుపుకొన్నారు. దత్తాత్రేయుడి ఆలయాల్లో ప్రత్యేక పూజలు, ఊయల సేవలు, అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు. వొడ్డెపల్లిలోని దత్తాశ్రమంలో నిర్వహించిన దత్తాత్రేయుడి బారసాల, జాతరలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిట్లం మండలంలోని సిద్ధులగుట్టపై ఉన్న దత్తాత్రేయ స్వామిని దర్శించుకునేందుకు భక్తులు బారులు తీరారు. బిచ్కుంద లోని కినీ మహరాజ్ మఠంలో నిర్వహించిన ఊయల సేవలో సర్పంచ్ శ్రీలేఖ రాజు పాల్గొన్నారు. మద్నూర్‌లోని మాణిక్‌ప్రభు మందిరం, పెద్ద తడ్గూర్‌లో దత్త జయంతి ఉత్సవాలు కొనసాగాయి. పెద్ద తడ్గూర్‌లో నిర్వహించిన వార్కారీల భజనలు, కీర్తనల్లో జుక్కల్ మాజీ ఎమ్మెల్యే హన్మంత్‌షిండే పాల్గొన్నారు. డోంగ్లీ మండలంలోని దత్తాత్రేయ మందిరంలో మల్లికార్జున్ శివాచార్య స్వామి భక్తులకు ప్రవచనాలు చేశారు. అనంతరం ఊయల, అన్నదాన కార్యక్రమాలు కొనసాగాయి. భక్తులు పెద్దసంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. బాన్సువాడలో అయ్యప్ప ఆలయ సేవాసమితి ఆధ్వర్యంలో నిర్వహించిన దత్త జయంతిలో ఎమ్మెల్యే పోచారం శ్రీనివాసరెడ్డి సతీమణి పుష్పమ్మతో కలిసి పాల్గొన్నారు. ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో జ్ఞాన సరస్వతీ ఆలయ ధర్మకర్త శంభురెడ్డి, రైతుబంధు సమితి జిల్లా కన్వీనర్ అంజిరెడ్డి, సొసైటీ చైర్మన్ కృష్ణారెడ్డి, బీర్కూర్ మాజీ జడ్పీటీసి సతీశ్ తదితరులు పాల్గొన్నారు. మండలంలోని బోర్లం, ఇబ్రహీంపేట్ తదితర గ్రామాల్లో దత్త జయంతి ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఇబ్రహీంపేట్ సర్పంచ్ నారాయణరెడ్డి, ఆలయ అర్చకుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఎల్లారెడ్డిలోని సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు కొనసాగాయి. పట్టణ శివారులోని దత్తగిరి ఆశ్రమంలో దత్త జయంతి సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటుచేశారు. కళ్యాణి గ్రామంలో ఉన్న దోరుదొండ స్వామి ఆలయాన్ని పూలతో అందంగా అలంకరించారు. ఉదయం నుంచి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఉత్సవాల్లో ఎల్లారెడ్డి, లింగారెడ్డిపేట, కళ్యాణి తదితర గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

దత్తాత్రేయుడి బారసాల నిర్వహిస్తున్న మహిళలు



బాన్సువాడ మండలం ఇబ్రహీంపేట్‌లో భక్తులు

కళ్యాణి గ్రామ శివారులోని దోరుదొండ స్వామి ఆశ్రమంలో ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-314383-All

CHANGE OF NAME

I, GUZZALA DHARMA REDDY (Old name) S/o. LATE GUJJULA RAJA REDDY R/o.H.No.6-72, Vil:Tadbiloli, G.P.Tadbiloli, Mdl: Renjal, Dist. Nizamabad T.S., Passport No. X7147882 Changed my Surname as GUJJULA DHARMA REDDY (New name) S/o.GUJJULA RAJA REDDY.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే.
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన 4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును
సెల్: 91827 77590

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

లింగంపల్లి శ్రీకృష్ణ మందిరంలో రథోత్సవాన్ని నిర్వహిస్తున్న భక్తులు

రథోత్సవం

సదాశివనగర్, డిసెంబర్ 26: మండలంలోని లింగంపల్లిలో గ్రామంలో ఉన్న శ్రీకృష్ణ మందిరంలో గీతా, దత్త జయంతి ఉత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా మంగళవారం రథోత్సవాన్ని నిర్వహించారు. రథాన్ని గ్రామంలో ప్రధాన వీధుల్లో ఊరేగించారు. మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు.

మురికి కాల్వలో పడి ఒకరి మృతి

సదాశివనగర్, డిసెంబర్ 26: మురికి కాలువలో పడి వ్యక్తి మృతిచెందిన ఘటన మండలంలోని కుప్రియాల్ గ్రామంలో చోటుచేసుకున్నది. ఎస్సై రాజు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని ప్రకాశం జిల్లాకు చెందిన తిరుమల తిరుపతి రావు (50) అడ్లూర్ ఎల్లారెడ్డిలో ఇండ్లు నిర్మించే మేస్త్రీ చిన్నూ వద్ద కూలీగా పనిచేస్తున్నాడు. మంగళవారం ఉదయం అతడు మేస్త్రీ చిన్నూ వద్ద రూ.500 తీసుకొని కుప్రియాల్ వెళ్లాడు. గ్రామ శివారులోని కల్వర్టు పైనుంచి కింద మురికి కాలువలో పడడంతో మృతిచెందాడు. పంచాయతీ కార్యదర్శి, కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ప్రభుత్వ దవాఖానకు తరలించామన్నారు.

మహ్మద్‌నగర్‌లో అయ్యప్ప పడిపూజ



అభిషేకం నిర్వహిస్తున్న జడ్పీ మాజీ చైర్మన్ రాజు

నిజాంసాగర్, డిసెంబర్ 26: మహ్మద్‌నగర్ మండల కేంద్రంలో సోమవారం రాత్రి అయ్యప్ప మాలధారులు సామూహిక మహాపడి పూజా కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో ఈ పూజా కార్యక్రమాన్ని కొనసాగించారు. రాత్రి ప్రారంభమైన మహాపడి పూజ అర్ధరాత్రి వరకు కొనసాగించారు. మెట్ల పూజ, అభిషేకాలు, శాస్త్ర కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో జడ్పీ మాజీ చైర్మన్ దఫేదార్ రాజు, సర్పంచ్ బాలామణి, వేద పండితుడు సంజీవ్‌రావు, గురుస్వాములు, మాలధారులు అమర్‌సింగ్, గంగి రమేశ్, మహేందర్, నాగరాజు, రవి, పలు మండలాల నుంచి వచ్చిన మాలధారులు, భక్తులు పాల్గొన్నారు.